ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 07 మే, 2025 | పేజీలు : 08

# ఇసుక అక్రమ నిల్వలు పట్టివేత



**ప్రజాపక్షం/గంగాధర:** అక్రమంగా నిల్వ ఉంచిన 12 ట్రాక్టర్ల ఇసుక డంపులను మంగళవారం గంగాధర ఎస్‌హెచ్‌వో ఎస్సై స్వాతి సీజ్ చేశారు. మండలంలోని ఆచంపల్లి, కృష్ణానగర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను గుర్తించి సీజ్ చేసి మండల తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన తరలించిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆమె వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రక్తమోడుతున్న నిర్మల్, బైంసా రహదారులు

**4 నెలలు..244 ప్రమాదాలు**

**టోల్ వసూలుపై ఉన్న శ్రద్ధ రహదారుల బాగుపై పెట్టరా..?**

**ఇరుకు రోడ్లు.. స్పీడ్ బ్రేకర్‌లు..**



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్,బైంసా 61వ జాతీయ రహదారి ప్రమాదాల పరంపర కొనసాగుతుంది.గత నాలుగు నెలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో 244 వాహన ప్రమాదాలు సంభవించగా 60 మంది మృతి చెందారు.364 మందికి తీవ్ర గాయాలపాలై ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.దీంతో జిల్లా వాసులు వాహన ప్రమాదాల పట్ల తీవ్ర భయాందోళనలను వ్యక్తపరుస్తున్నారు.జనవరి,ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ అత్యధికంగా నిర్మల్ ,బైంసా జాతీయ రహదారిపైనే ప్రమాదలు జరిగాయి.చేతికి అందిన కొడుకు,ఇంటికి పెద్ద దిక్కు అయినా యజమాని ఇలా చెప్పుకుంటూ పోతే వాహన ప్రమాదాలలో మృత్యువాత పడి కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి.

**రక్తమోడుతున్న రహదారులు...**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఏదో ఒక మూలన రోడ్డు ప్రమాదాలు తరచుగా సంభవిస్తున్నాయి.దీంతో రహదారులు రక్తమోడుతున్నాయి.మైనర్ బాలులు వాహనాలు నడపడం,మద్యం సేవించి వాహనాలు నడపడం,అతివేగం,సెల్ఫోన్ వాడుతూ వాహనాలను నడపడం తో ఎక్కువగా ప్రమాదాలు సంభవింస్తున్నాయని ప్రాథమికంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.ఏది ఏమైనప్పటికీ వృద్ధాప్యంలో తమకు జీవనాధారం అవుతారు అనుకుంటున్నా యువకులు,కుటుంబాన్ని పోషిస్తారని భార్యాబిడ్డలు ఇలా వాహన ప్రమాదాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.అజాగ్రత్త వల్ల వాహనాలు నడపడంతో వాహన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.టోల్ వసూల్ పై శ్రద్ధ రహదారుల బాగుపై పెట్టారా..? నిర్మల్,బైంసా జాతీయ రహదారిపై రహదారి నిర్మించామని దిలావర్పూర్ మండలంలో టోల్ ప్లాజా ఏర్పాటు చేశారు.అటువైపుగా రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలపై టోలల్ వసూలు చేస్తున్నారు.కాగా టోల్ వసూలు పై పెట్టిన శ్రద్ధ రహదారుల బాగుపై పెట్టడం లేదంటూ ప్రయాణికులు విమర్శిస్తున్నారు.నిర్మల్,బైంసా జాతీలయ రహదారిపై నిత్యం వేలల్లో వాహనాలు వస్తూపోతూ ఉంటాయి.కానీ రహదారి మాత్రం అంతంత మాత్రమే వాహనాల రాకపోకలకు సరైన రోడ్డు వేయకుండానే టోల్ వసూలు చేస్తున్నారు.అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెండు,మూడు వాహనాలు ఒకేసారి వస్తే రోడ్డుకు అటువైపు ఇటువైపు ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయంటూ విమర్శిస్తున్నారు.టోల్ వసూలు చేస్తున్నప్పుడు జాతీయ రహదారికి డివైడర్‌లను ఏర్పాటు చేస్తే వాహన ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుందని పలువురు సూచిస్తున్నారు.కాగా రోడ్డు నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండటంతో ఈ మార్గంలో తరచుగా వాహన ప్రమాదాలు సంభవిస్తున్నాయి.మొన్నటికి మొన్న చిట్యాల వద్ద జరిగిన వాహన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా,ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.నర్సాపూర్(జి) మండలం తూరాటి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా,30 మందికి పైగా గాయపడ్డారు.బైంసా మండలం వనల్పహాడ్ గ్రామం వద్ద 14 ఏళ్ల బాలుడు గంగాధరోల్ల అనిల్ బైక్ స్కిడ్ కావడంతో తలకు తీవ్ర గాయాలు వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు.తానూర్‌మండలంలో 36 ఏళ్ల అనిల్ అనే వ్యక్తి

తరువాయి 2లో

# గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది

**ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారుడు**



**ప్రజాపక్షం/పాలకుర్తి :** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం వల్లనే నేడు రాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని, అయినప్పటికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలను సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్‌రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావులు అన్నారు. మంగళవారం రాత్రి పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కలగూడూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టారు. బిఆర్‌ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనేక దాడులకు పాల్పడ్డారని, పదేళ్ల పాలనలో రైతులను, ప్రజలను అరిగోస పెట్టారని మక్కన్‌సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టడం ద్వారా నేడు మోడీ తప్పనిసరి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు నిర్ణయించారన్నారు. రామగుండంలో విద్యుత్తు ప్లాంటు ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, పాలకుర్తి, అంతర్గాం మండలాల్లోని రైతాంగానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించామని తెలిపారు. కుక్కలగూడూర్ గ్రామంలో 80 శాతం వరకు రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం తిరుపతి, కాంగ్రెస్‌పార్టీ అంతర్గాం, పాలకుర్తి మండలాల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, పెంద్రు హన్మాన్‌రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నృసింహుడిని దర్శించుకున్న మాజీ మంత్రి ఈశ్వర్




**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారిని మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకున్నారు. మొదట ప్రధానాలయం శ్రీ యోగానంద నరసింహుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్ని అనుబంధ ఆలయాలలోని స్వామివారలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో మాజీ మంత్రిని సత్కరించి ప్రసాదం అందించారు. పట్టణంలోని నాగమయ్య దేవాలయ పునః ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కొప్పుల హాజరయ్యారు. మాజీమంత్రి ఈశ్వర్ వెంట డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, నాయకులు సంగి శేఖర్, స్థంభంకాడి మహేష్, చిలివేరి శ్యాం, అనంతుల లక్ష్మణ్ ఉన్నారు.

# కాంగ్రెస్ నుంచి పురమల్ల శ్రీనివాస్ సస్పెన్షన్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్‌కు అధిష్టానం షాక్ ఇచ్చింది. పార్టీ వ్యతిరేక వ్యవహారాలు, కార్యక్రమాలు అవలంభిస్తున్నారన్న అభియోగాలపై నోటీసులిచ్చి సంజాయిషీ తీసుకున్న టిపిసిసి క్రమశిక్షణ కమిటీ సస్పెండ్ చేయాలన్న నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి డా.జి.చిన్నా రెడ్డి పురమల్ల శ్రీనివాస్‌ను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ సర్పంచ్‌గా పురమల్ల శ్రీనివాస్, ఆయన బార్య ఎంపిపిగా బిఆర్‌ఎస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్న క్రమంలో అప్పటి మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో పొసగలేదు. భూములు, తదితర వ్యవహారాల్లో ఇద్దరి మధ్య తారాస్థాయికి చేరగా పురమల్ల శ్రీనివాస్‌కు జైలుకు వెళ్లి వచ్చారు. ఇదే క్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో చేరగా అనూహ్యంగా అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. కాగా బరిలో ఉన్న పురమల్ల శ్రీనివాస్ పార్టీ అగ్రనేతలు, నాయకులు, కార్యకర్తలందరితో సమన్వయం చేసుకోవడంలో విఫలమై ఓటమిపాలయ్యారని విమర్శలున్నాయి. తదుపరి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా పదవీ బాధ్యతలు అప్పజెప్పగా ఆది నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్ విషయంలో మరో వర్గంగా ఉంటూ వస్తున్నాడు. గతంలో డిసిసి ఆఫీసులో సమావేశం పెట్టి మంత్రి పొన్నంతో పాటు అధిష్టానంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పార్టీ అధిష్టానం ఒకసారి నోటీసులు జారీ చేసింది. మరోసారి ఇటీవల సమన్వయ సమావేశంలో ఏఐసిసి సెక్రటరీ సమక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌నుద్దేశించి పరోక్షంగా పలు వ్యాఖ్యలు చేయడంపై దుమారమే రేగింది. ఈ విషయాన్ని కరీంనగర్ జిల్లాకు చెందిన పార్టీ నాయకులు సీరియస్‌గా తీసుకుని అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తించారు. ఈ క్రమంలో పురమల్ల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయడం చర్చనీయాంశమయ్యింది. ఆయన భవిష్యత్తు ఎటువైపో ప్రశ్నార్థకంగా మారింది.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వప్నరాణి



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వప్నరాణి అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సెక్రటరీ రణధీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా జడ్జి స్వప్నరాణి పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశంతో, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే సైబర్ క్రైమ్ నేరాల పట్ల ఉద్యోగస్తులు, రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటని యువకులు లైసెన్సులు లేకుండా రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నడపడం వల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి కారణమైన యువకులు వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వరకట్న వేధింపులు, భూ తగాదాలు, గృహహింస కేసుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ మధ్యకాలంలో యువత అత్యధికంగా చేలరేగుతున్న డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు లోను కాకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేశారు. గంజాయి, డ్రగ్స్ కేసులలో నేరం నమోదవుతే, కఠినపరమైన శిక్షలు తప్పవని తెలిపారు. ప్రజల యొక్క సమస్యలను జిల్లా జడ్జి స్వప్నరాణి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రణధీర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో సోమవారం వీచిన ఈదురు గాలుల భీభత్సానికి అదే గ్రామానికి చెందిన ఆలకుంట కవిత ఇంటి పై కప్పు ఎగిరిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న నిరుపేద కుటుంబాన్ని అర్హులుగా గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడెపు అనిల్, కొత్తపల్లి నారాయణ, వకీలోద్దిన్, కడమంచి దేవేందర్, శివరాత్రి రాజు, సల్కమ్ ఎల్లం, మెరుగు పవన్ ఉన్నారు.

## పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ స్టేట్ వారి ఆదేశానుసారం ముస్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్ మంగళవారం ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ తెలిపారు. ఈ క్యాంప్ లో విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వివిధ రకాలైన అంశాలు డ్రాయింగ్, గార్డెనింగ్, వివిధ రకాల డాన్సులు, యోగా, అందమైన చేతి వ్రాత, క్రీడలైన వాలీబాల్, చెస్, క్యారమ్స్, లూడో అంశాలపైన శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. ఈ సదవకాశాన్ని మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగాపాఠశాలప్రధానోపాధ్యాయులు కోరారు.

## కెటిఆర్‌కు కోరుకంటి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** వరంగల్‌లో ఇటీవల జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటీఆర్‌కు రామగుండం మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కెటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు కోరుకంటి చందర్ తెలిపారు.

# బుద్ధ పూర్ణిమ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ప్రపంచ మానవాళికి చరిత్రలో గొప్ప ఆధ్యాత్మిక గురువు గౌతమ బుద్ధుని జన్మదినం వైశాఖ పౌర్ణమి బుద్ధ పూర్ణిమ ఉత్సవం ఈనెల 12వ తేదీన మెట్పల్లి పట్టణ కేంద్రంలో నవయాన్ బుద్ధిష్ట సొసైటీ మెట్పల్లి ,బుద్ధిష్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జరుగుతున్న సందర్భంగా బుద్ధ పూర్ణిమ కరపత్రం ను జగిత్యాల్ జిల్లా కేంద్రంలోని ఆర్‌డిఓ ఆఫీస్ కార్యాలయం వద్ద వివిధ సంఘాల నాయకులతోకలిసిఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగవాన్ బుద్ధ పూర్ణిమ జయంతి మహోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని అంబేద్కర్ సంఘాల నాయకులు బిసి ఎస్టీ సంఘాల నాయకులు మేధావులు దళిత బహుజన ఉద్యమకారులు కళాకారులు వివిధ సంఘాల మేధావులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దయ్య రఘువీర్ నవయాన్ బుద్ధిష్ట్ సొసైటీ అధ్యక్షుడు,ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్, దూడ తిరుపతి మహారాజ్,లక్పతి , అడ్వకేట్ బిరుదుల లక్ష్మన్, నరేందర్ ఎన్బిఎస్ అధ్యక్షులు,రెవెళ్ళి రవీందర్ బామ్ సెఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ,పి రవీందర్ టీచర్ ,డి రాజయ్య, దుమాల రాజ్ కుమార్ మాజీ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు, గుడికందుల మహేష్ అడ్వకేట్, నక్క రమేష్,దళిత సంఘాల నాయకులు గిరిధర్,విష్ణు ,టి.మహేష్,డి.సతీష్ ఉన్నారు.

# రక్తమోడుతున్న నిర్మల్, బైంసా రహదారులు

(మొదటి పేజీ తరువాయి)




బైక్ స్కిడ్ కావడంతో తలకు తీవ్ర గాయాలు వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో మరో యువతి స్వల్ప గాయాలతో బయటపడింది.బైంసా మండలం దేగాం గ్రామంలో వడ్ల లోడ్‌తో వెళ్తున్న లారీ మూల మలుపు వద్ద బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగలేదు,నర్సాపూర్ (జి) మండలం చక్పెల్లి గ్రామం వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో తండ్రి కుమారుడు మృతి చెందారు.ఇలా చెప్పుకుంటూ పోతే వందల్లో వాహన ప్రమాదాలు ఈ మార్గంలో సంభవించాయని ప్రయాణికులు వాపోతున్నారు.రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉండటంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శిస్తున్నారు.

### ఇరుకు రోడ్లు...స్పీడ్ బ్రేకర్లు..

జిల్లావ్యాప్తంగా ఎటు చూసినా జాతీయ రహదారులతో సైతం ఇరుకు రోడ్డు దర్శనమిస్తాయి.ఇరుకైన రోడ్లపై ప్రయాణించేటప్పుడు అతివేగంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలను ఢీకొట్టడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.సంబంధిత అధికారులు రహదారుల విస్తరణ గురించి పట్టించుకోవడం లేదంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్లపై ప్రయాణించాలంటేనే భయంగా ఉందంటూ,ఎటువైపు నుండి ఏ వాహనం వచ్చి ఢీకొంటుందో బయటకు వెళ్లిన ప్రతిసారి ఇంటికి వస్తామా రామ అంటూ అరచేతిలో ప్రాణం పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుందంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా నిర్మల్ నుండి బైంసా వరకు అడుగడుగునా అస్తవ్యస్తంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనాలు స్కిడ్ అవుతున్నాయని దీంతో తీవ్ర గ్రాయాల పాలవుతున్నామని అంటున్నారు.నిత్యం ప్రయాణించే ప్రయాణికులు ఈ స్పీడ్ బ్రేకర్ల వల్ల వెన్ను నొప్పి తదితర సమస్యలతో బాధపడుతున్నామని చెబుతున్నారు.తూతు మంత్రంగా రోడ్ల నిర్మాణాలు చేపట్టి అక్రమంగా టోల్ వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## గుట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ బాల ముకుందాంపై దాడి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** గుట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ బాల ముకుందాం పై ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ దాడి చేయడంతో బాల ముకుందాంకు మెడ పైన, చేతికి గాయాలవడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లి గ్రామనికి చెందిన దుమ్మని బాల ముకుందం 59 సం" పేరక కులానికి చెందిన అతనిపై అదే గ్రామానికి" చెందిన మాజీ ఉప సర్పంచ్ అయిన ముద్దసాని గంగాధర్ 52 సం పెరిక కులానికి చెందిన అతను గ్రామకంఠం విషయంలో, రోడ్డు నిర్మాణ విషయంలో, గ్రామ అభివృద్ధి విషయాలలో గొడవలు జరగగా అట్టి విషయాలను మనసులో పెట్టుకొని మంగళవారం రోజున ఉదయం 9 గంటల సమయంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు నిలబడి ఉన్న బాలముకుందంపై ముద్దసాని గంగాధర్ కర్రతో దాడి చేయడంతో మెడ పైన, చేతికి గాయాలవడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్ళినని బాలముకుందం ఫిర్యాదు చేయగా జగిత్యాల రూరల్ పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునమ్మని తెలిపారు.


## పాకిస్తాన్ జాతీయుల కోసం కార్డన్‌సెర్చ్ చేపట్టాలి



**ప్రజాపక్షం/రామగుండం :** భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు దేశం విడిచి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినప్పటికి ఇంకా పలుచోట్ల పాకిస్తాన్ జాతీయులు ఉన్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో బిజెపి రాష్ట్రశాఖ పిలుపు మేరకు స్థానిక నాయకులు రామగుండం తహసీల్దారు శ్రీపాద ఈశ్వర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పాకిస్తాన్ జాతీయులు ఉన్నారా? లేదా? అనే విషయాన్ని పరిశీలించాలన్నారు. అవసరమైతే పోలీసుల సాయంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కార్డన్‌సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. అనుమానస్పదంగా ఉన్న ప్రతి ఇంటిని తనిఖీ చేయాలన్నారు. పాకిస్తాన్‌కు వెళ్లకుండా అక్రమంగా ఇక్కడే ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. బిజెపి జిల్లా నాయకులు సోమారపు లావణ్య, సుల్వ లక్ష్మీ నర్సయ్య, మహవధి రామన్న, గోపగోని నవీన్, బైరం కుమార్, ఈదునూరి మల్లేష్, శ్రవణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయానికి విరాళం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** అయ్యప్ప స్వామి దేవాలయానికి పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమిరి శెట్టి తిరుపతి విరాళాన్ని అందించారు. మంగళవారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో నూతనంగా శరవేగంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి తనవంతుగా నిర్మాణ కమిటీ నాయకులు సాయిరి మహేందర్ కు 11,116 రూపాయలు ను అందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలో కురిసిన వడగళ్ల వర్షాలతో దెబ్బతిన్న వరిపంటలను, మామిడి ఇతర పండ్ల తోటలను వెంటనే వ్యవసాయ అధికారులు పరిశీలించి, అంచనాలు రూపొందించి రైతులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండంలోని ఒగులాపూర్ గ్రామంలో వడగండ్ల వానకు రాలిన మామిడితోటలను వారు పరిశీలించి మాట్లాడారు. మండలంలో చాలా గ్రామాలలో ఐకెపి సెంటర్ల వద్ద ఆరబోసిన వరిధాన్యం వడగండ్ల వానతో పూర్తిగా తడిసిముద్దయ్యాయని ఆవేదన వర్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులకు చేతికి అందిన పంట వడగండ్లవానతో నీటిలో కలిసిపోయిందని, మామిడి ఇతర పండ్ల తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని రైతులు తీవ్ర ఆవేదనతో కృంగిపోతున్నారని, వెంటనే ప్రభుత్వం ప్రతి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పంట బీమా పథకాన్ని అమలు చేసి ఉంటే రైతులకు ఎంతో ఉపయోగపడేదని, ప్రభుత్వ అసమర్థ విధానంతో ప్రతి రైతు పరిహారాన్ని గ్యారంటీగా అందుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లేకుంటే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆయనతో పాటు పత్తెం రాజేశ్వర్‌రెడ్డి, తాటిపెల్లి లింగయ్య, బోయిని శ్రీనివాస్ తదితరులున్నారు.

# పాకిస్తానీలు దేశం విడిచి వెళ్లేలా చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/రామడుగు :** తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలను భారతదేశం విడిచి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి రామడుగు మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్‌యాదవ్ మాట్లాడుతూ నిర్ణీత సమయం ఇచ్చినప్పటికీ పాకిస్తానీ దేశస్తులు భారతదేశంలో అక్రమంగా ఉంటున్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి పోషిస్తోందన్నారు. వెంటనే వారిని గుర్తించి దేశం విడిచి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, ఉపాధ్యక్షులు కారుపాకాల అంజిబాబు, అంబటి నర్సంగరావు, కళ్లెం శివ, బద్దం లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, మండల ఒబిసి మోర్చా అధ్యక్షుడు బొమ్మకంటి భాస్కర్‌చారి, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, మండల కార్యదర్శి సిరిమల్ల మదన్ మోహన్, బూత్ కమిటీ అధ్యక్షుడు రాగం కనకయ్య, ఉత్తెమ్ కనుకరాజు, వేముల శ్రీనివాస్, నాగి లచ్చయ్య, మంద రాజశేఖర్, కత్తి సాయి, వడ్లూరి రాజేందర్ తదితరులున్నారు.

# వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర వ్యవసాయ మార్కెట్‌లో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మంగళవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్‌కుమార్‌లు మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన ఏర్పాట్లు లేకపోవడం, కొనుగోలులో జాప్యం కారణంగా అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే ధాన్యం తడిసిపోయిందని, ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూం నారాయణ, కోల అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్‌సాగర్, మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, వొడ్నాల రాజు, ఆకుల మనోహర్, సర్వ్ శ్రీనివాస్, ఆర్ష రాజు, దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్, గాలిపెల్లి శ్రీనివాస్, పరశురాములు, గంట రమేష్, చిందం ఆంజనేయులు, దయ్యాల ప్రణయ్, కడపల తిరుపతి, ముదం అనిలగుండా అఖిల్, ప్రశాంత్, కట్ల శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలున్నారు.

# ముఖ్యమంత్రిని అభ్యర్థించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఒకానొక దశలో నష్టాలబారిన పడినప్పుడు లాభాల బాటలోకి తెచ్చిన విశ్రాంత సింగరేణి ఉద్యోగులు సరైన వైద్య సదుపాయాలు అందక, పింఛను అందక తీవ్ర ఇబ్బందులు పడుతుండటం ఆందోళన కలిగిస్తోందనీ, విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబర్ 7, 2024న ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో చెన్నూరు డా.వివేక్ వెంకటస్వామి అభ్యర్థన మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు వైద్య ప్రయోజనం కోసం 8లక్షలు బదులుగా 10లక్షల రూపాయల విలువ గల వైద్య సదుపాయం ఇంకా అమలు, ఆన్‌రోల్, రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనం కోసం హైదరాబాద్‌లో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి త్వరితగతిన నెలకొల్పాలని, అదనంగా దివంగత కాకా వెంకటస్వామి ప్రారంభించిన బొగ్గు గనుల ఉద్యోగుల కోసం 1998 నాటి పెన్షన్ పథకం గత 27 సంవత్సరాలుగా సమీక్షించబడలేదనీ, కోల్ ఇండియా, సింగరేణిలో దాదాపు రెండు లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులకు కేవలం రూ.1,000 నెలవారీ పెన్షన్ పొందుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ఎంపి గడ్డం వంశీకృష్ణ లోక్‌సభలో పింఛను పెంపుదల అంశాన్ని పలుమార్లు లేవనెత్తినా అవసరమైన చర్యలు తీసుకోలేదని, రిటైర్డ్ ఉద్యోగులకు చేసిన వాగ్దానాలను వైద్య సదుపాయాలను అమలు చేసేలా సింగరేణి సిఎండిని తగినవిధంగా ఆదేశించవలసిందిగా కోరారు.

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రామచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సలహాదారులు టి.ఉమాకర్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కె.బీరయ్య, కోశాధికారి ఎం.విజయబాబు, సంయుక్త కార్యదర్శులు ఎస్.నర్సింగ్‌రావు, గీస కనకయ్య తదితరులు ముఖ్యమంత్రి కి పంపిన లేఖలో తెలిపారు.



## తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్

**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట మండల తహసీల్దార్‌గా బదిలీపై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చలమల్ల రాజును వారి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. జమ్మికుంట పట్టణ, మండల ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా సకాలంలో స్పందించి పరిష్కరించే విధంగా ముందుండాలని కోరారు. యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ జనరల్ సెక్రటరీ చైతన్య రమేష్, సంధ్యా నవీన్, సెక్రటరీ సజ్జు, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజ్‌కుమార్, పాతకాల రమేష్ తదితరులున్నారు.



## రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ.లక్ష 116 విరాళం

**ప్రజాపక్షం/రామడుగు :** మండలంలోని చిప్పకుర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయానికి పులి లత ఆంజనేయులు గౌడ్ (జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్) రూ.లక్ష 116 విరాళం అందించారు. అదేవిధంగా రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయానికి సంబంధించిన సింహద్వార తలుపులకు అదనంగా అయ్యే మరో రూ.లక్ష రూపాయలను సైతం తామే భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు కుల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గౌడ సంఘం ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్లతో పాటు పలువురు గ్రామస్తులు, కుల సంఘం నాయకులున్నారు.



## నాయబ్ తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో నాయబ్ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న, వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులందరినీ వెంటనే గుర్తించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతిరెడ్డి, తడిగొప్పుల రమేష్, నల్ల లింగారెడ్డి, తాళ్ల లావణ్య, రావుల విజయ్‌బాబు, మురహరి గోపాల్, మురహరి శంకర్, మట్టపవన్ రెడ్డి, కొక్కుల దేవేందర్ తదితరులున్నారు.



## వారం రోజులలో పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు పూర్తిచేయాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లిలోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/గంగాధర :** తెలంగాణలో అక్రమంగా నివసిస్తూ పాకిస్తానీ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ అనుపమరావుకు వినతిపత్రం సమర్పించారు. కాశ్మీర్‌లోని పహల్గాంలో తీవ్రవాదులు పాల్పడిన అమానవీయ ఘటన దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న, వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులందరినీ వెంటనే గుర్తించాలని కోరారు. జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశం కావున ఆలస్యం చేయకుండా జాబితా తయారు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూం నారాయణ, కోలఅశోక్, మల్యాల వినయ్‌సాగర్, రాజిరెడ్డి, వొడ్నాల రాజు, ఆకుల మనోహర్, సర్వ్ శ్రీనివాస్, అర్షరాజు, దాసరి ఆంజనేయులు, శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, గాలిపెల్లి శ్రీనివాస్, పరశురాములు, గంట రమేష్, దయ్యాల ప్రణయ్, కడపల తిరుపతి, ముదం అనిల్, గుండా అఖిల ప్రశాంత్, చిందం ఆంజనేయులు, కట్ల శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జమ్మికుంట:** హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో మే 22న సాయంత్రం 4 గంటలకు జరగనున్న హిందూ ఏక్తా యాత్ర పోస్టర్‌ను మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆవిష్కరించారు. బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ హిందూ ఏక్తాయాత్రకు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి, తడిగొప్పుల రమేష్, నల్ల లింగారెడ్డి, తాళ్ల లావణ్య, రావుల విజయ్‌బాబు, మురహరి గోపాల్, మురహరి శంకర్, మట్ట పవన్‌రెడ్డి, కొక్కుల దేవేందర్, చదువు సాయిరెడ్డి, వలసాని సునీల్, ఇంగ్లీ రమేష్, జోడు సంపత్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గురుకుంట్ల అనిల్, రావుల అశోక్ న్నారు.

# ప్రతిభ ఉన్న విద్యార్థినికి ఎమ్మెల్యే ప్రోత్సాహం

రూ.70వేల విలువైన లండన్ విమాన టికెట్ అందజేత



**ప్రజాపక్షం/గంగాధర:** ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళుతున్న విద్యార్థినిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రోత్సహించి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం శతాక్షికి లండన్‌లోని గ్రీన్‌విచ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదవడానికి అవకాశం వచ్చింది. ఉన్నత చదువుల కోసం శతాక్షి దేశాలకు వెళ్తున్న విషయాన్ని స్థానికుల ద్వారా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి వచ్చింది. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంలో ముందుండే ఎమ్మెల్యే మేడిపల్లి శతాక్షికి ఆర్థిక సహకారం అందజేయాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం కరీంనగర్‌లోని తన నివాసంలో శతాక్షిని అభినందించి స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన రూ.70 విలువైన విమాన టికెట్‌ను అందజేశారు. ఖండాంతరాలు దాటి చదివి నిర్మాత అంబేద్కర్ వలె భారతదేశానికి ఖ్యాతిని తీసుకురావాలని విద్యార్థినికి ఎమ్మెల్యే సూచించారు. విమాన టికెట్‌ను అందజేసిన ఎమ్మెల్యేకు శతాక్షి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా విద్యార్థినిని ప్రోత్సహించి ఆర్థిక సహకారం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండల ప్రజలు అభినందించారు.

## బాలిక సాధికారత మిషన్ వర్క్‌షాప్ ప్రారంభం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసిలో బాలిక సాధికారత మిషన్ రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌ను రామగుండం అండ్ తెలంగాణ విద్యుత్తు ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ చందన్ కుమార్ సమంత మంగళవారం ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొంటున్న సమీప ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 120 మంది బాలికలకు అకడమిక్ సపోర్టు, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మక వ్యక్తీకరణ, శారీరక విశ్వాసం వంటి పలు అంశాలపై నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందుతున్న బాలికలకు స్టడీ కిట్, యూనిఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ రాఖీ సమంత, ఎన్‌టిపిసి అధికారులు పాల్గొన్నారు.

వార్తకు ఫోటో ఉంది

## పొన్నంకు క్రీడా సంఘాల అభినందన



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరాల నిర్వహణకు చొరవ చూపిన రాష్ట్ర రవాణా బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల బాధ్యులు అభినందించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా వేసవిలో క్రీడా శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అయితే ఈ యేడు గడువు సమీపిస్తున్న నగరపాలక సంస్థ క్రీడా శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై ఈ తరుణంలో ఇటీవల జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి సమ్మర్‌క్యాంపుల నిర్వహణ ఆవశ్యకతపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన మంత్రి వెంటనే కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్‌లను సత్వరమే సమ్మర్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, ఎస్‌జిఎఫ్, జిల్లా ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, వివిధ క్రీడాసంఘాల ప్రతినిధులు, క్రీడాకారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తపరిచారు.

# అకాల వర్షంతో అన్నదాత ఆగం

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/గంగాధర:** ఆరుగాలం కష్టపడి పంటసాగు చేసిన రైతులకు అడుగడుగునా కష్టాలే ఎదురవుతున్నాయని, పంటసాగు ప్రారంభం నాటి నుంచి పంటను విక్రయించే వరకు అన్నదాత పడరాని పాట్లు పడుతున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాల్లో నిల్వ ఉన్న వడ్లను సకాలంలో కొనుగోలు చేయక పోవడంతో అకాల వర్షాలకు పంటలు తడిసిముద్దయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీని వల్ల రైతులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం అమ్మిన డబ్బులు పది రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదని వాపోయారు. 78 గంటల్లో చెల్లించాలన్న మంత్రి మాటలు ఉత్తవేనని తేలిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రహసనంగా మారిందన్నారు. వడ్ల కొనుగోలు వేగవంతం చేసి సకాలంలో ధాన్యం డబ్బులు జమ చేయాలన్నారు.

# గ్రీన్‌బెల్ట్ అభివృద్ధికి శ్రీకారం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ యాష్‌పాండ్ సమీపంలో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి కోసం ఎన్‌టిపిసి రామగుండం అండ్ తెలంగాణ విద్యుత్తు ప్రాజెక్టులు ప్లాంటేషన్ డ్రైవ్‌ను మంగళవారం ప్రారంభించాయి. ఈ మేరకు ఎన్‌టిపిసి ఈడీ చందన్ కుమార్ సమంత ప్లాంటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించి మొక్కలు నాటారు. ఈడీతో పాటు జనరల్ మేనేజర్లు ఎకె.త్రిపాఠి, ముకుల్‌రాయ్, కెసి.సింఘారాయ్, బిజోయ్ కుమార్ సిక్దార్, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టిఎఫ్‌డిసిఎల్) అధికార బృందం పాల్గొన్నారు. పర్యావరణ సమతుల్యతను మెరుగుపరిచేందుకు , కార్బన్ సీక్వెస్ట్రేషన్‌ను పెంచేందుకు, పరిసర ప్రాంతాల్లో జీవ వైవిధ్యాన్ని పెంచాలనే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఈడీ తెలిపారు. ఎన్‌టిపిసి విద్యుత్తు ప్లాంట్ల చుట్టూ అటవీకరణ, కార్బన్ సింక్‌ల సృష్టిపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా యాష్‌పాండ్ సమీపంలో భూమిని చదును చేశారు. జిప్సం, ఎరువును ఉపయోగించి మొక్కలు నాటేందుకు నేలను సిద్ధం చేశారు. 33 ఎకరాల్లో వివిధ రకాల స్థానిక జాతులకు చెందిన 33 వేల మొక్కలను నాటడానికి టిఎఫ్‌డిసిఎల్ బాధ్యత అప్పగించినట్లు ఎన్‌టిపిసి అధికారులు తెలిపారు.

# దేశం పరువు తీయడం రాహుల్‌కు అలవాటే

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సత్యం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాహుల్ మానసిక పరిపక్వతకు నిదర్శనం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం విమర్శించారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ మొన్నటికి మొన్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తే నరేంద్ర మోదీ తలదించుకుని వచ్చారని ఆయన స్థానంలో నెహ్రూ ఉంటే ఆ పని చేసేవాడు కాదని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని భారత సమాజానికి రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని సత్యం డిమాండ్ చేశారు. దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడడం రాహుల్‌కు అలవాటేనని గతంలో కూడా విదేశీ గడ్డపై చాలాసార్లు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడి భారతదేశంలో ఎవరికి రక్షణ లేదని హిందూ దేవిదేవతలు హింసావాదులని అందుకే వారి చేతుల్లో మారణాయుధాలైనశంఖు, చక్రం, గదా, త్రిశూలం లాంటి ఆయుధాలు ఉంటాయని నరేంద్ర మోదీ భారత్ మాతాకీ జై అంటాడని అసలు భరతమాత అంటే ఎవరు అసలు భారతమాత ఉందా అని ప్రశ్నించిన రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అన్నారు.భారతమాత అంటే ఎవరని నూట నలభై కోట్ల ప్రజానీకాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీని అవమానించినట్టేనని ఆయన అన్నారు.రాహుల్ కి మన విదేశాంగ విధానంపై దేశ చరిత్రపై ఎలాంటి అవగాహన లేదని, ప్రపంచానికే మోదీ పెద్దన్న అని అమెరికా అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలు రాహుల్ గుర్తుంచుకోవాలన్నారు. ప్రపంచ వే దికపై చాలా దేశాల అధ్యక్షులు మోడీకి పాదాభివందనం చేసిన విషయం రాహుల్ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ విప్ ఆది చేయూత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** భీమరం మండల కేంద్రంలో పర్యటనలో ఉన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం రోజున పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా చిలువేరి జమున శంకర్ దంపతులకు ఇరువురు భార్యాభర్తలకు పక్షవాతం రావడంతో ఆది శ్రీనివాస్ కి స్వయంగా తమ యొక్క బాధను తెలపడంతో వెంటనే స్పందించి వారి కుటుంబానికి క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయాలని స్థానిక నాయకులను ఆదేశించడంతో వెంటనే వారి కుటుంబానికి నిత్యవసరసరుకులు బియ్యం, నూనె, పప్పు, సామాగ్రి అందజేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ సమస్య చెప్పగానే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి భార్య భర్తలు, గ్రామస్తులు, నాయకులు, పలువురు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్ సంజీవ్, చెక్కపెల్లి మహేష్, సుధీర్, శంకర్, మాజీ సర్పంచ్ చిలివేరి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తానీలను బహిష్కరించాలంటూ డిటికి వినతి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయులను గుర్తించి వెంటనే వారి దేశానికి వెళ్లగొట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసీల్దార్ పార్థ సారధికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాల వెంకటరెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఘటన అనంతరం దేశరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో నివసిస్తున్న పాకిస్తానీయులను గుర్తించి వారి దేశానికి పంపించేందుకు గడువు విధించినప్పటికీ కొంత మంది ఇక్కడే ఉన్నారని, అలాంటి వారిని గుర్తించి వెంటనే బహిష్కరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొండయ్య, దాసర నరేందర్, కొయ్యడ అశోక్ , పెసర వీరాఅర్జున్, పదాల వెంకటలక్ష్మి , రాసమల్ల శ్రీనివాస్, కొయ్యడ కుమార్ యాదవ్, చెర్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, దాసరి సంపత్, రాజిరెడ్డి, రాజు, వడ్లకొండ రాజేందర్, బొజ్జ సాయి ప్రకాష్, గొల్లపల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు దాసారపు తిరుపతి, రాజయ్య, వికాస్, రమేష్ తదితరులున్నారు.

## రెండు గ్రామాల్లో సంవిధాన్ కార్యక్రమం



**ప్రజాపక్షం / మల్లాపూర్:** మండలంలోని సాతారం గుండంపల్లి గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, మాజీ ఎంపిపి నల్ల రాజన్న, నాయకులు రవీందర్, కమలాకర్, జెడి. ముత్యం, శ్రీనివాస్, భూమయ్య, సోమయ్య, రాజేందర్ తదితరులు ఉన్నారు.



## బిజెపిలోకి భారీగా చేరికలు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన 55 మంది పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్రావ్ ఆధ్వ ర్యంలో పార్టీ కండువా కప్పుకొని బిజెపిలో చేరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోదీ చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపట్ల ఆకర్షితులై పార్టీకి మద్దతుగా ఉండాలన్న ఉద్దేశ్యంతో పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు ప్రజలు పేర్కొన్నట్టు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. పార్టీలోకి చేరిన వారిలో సోల్కర్ రాము, ప్రభాకర్, సకారాం, గణపతి, మురళి, యువత ఉన్నారు. మాజీ ఎంపిపి మల్లిఖార్జున్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి జయరాజ్, వెంకన్న, ప్రహ్లాద్, ప్రసాద్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పద్యకవి వెంకట్‌కు దర్పణం సాహిత్య రాష్ట్ర సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, కవియాత్ర జాతీయ ప్రధానకార్యదర్శి డా.బి.వెంకట్ దర్పణం సాహిత్య రాష్ట్ర సన్మానమును అందుకున్నారు. మంగళవారం రోజు హైదరాబాదులోని రవీంద్రభారతి సమావేశ మందిరంలో దర్పణం సాహిత్య వేదిక, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, అశ్విని ప్రచురణలు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన డా.చీదెళ్ళ సీతాలక్ష్మి, పరిమి వెంకట సత్యమూర్తి దంపతులు రచించిన కవితాదర్పణం, హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన "సీతాశతకం" పుస్తకావిష్కరణ సభలలో జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో దర్పణం సాహిత్యవేదిక అధ్యక్షుడు డా.రామారావు, సూర్యప్రకాశరావు, హాస్యబ్రహ్మ శంకరనారాయణ, ప్రముఖకవి, సద్విమర్శకులు దాస్యం సేనాధిపతి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి, పుస్తక సమీక్షకులు చెన్నూరి సీతారాంబాబు, ముదిగొండ సంతోష్ కుమార్ శర్మ, ప్రముఖకవులు శ్రీరామకృష్ణ చంద్రమౌళి, వడ్డేపల్లి విజయల చేతుల మీదుగా దర్పణం రాష్ట్ర సాహిత్య సన్మానమును అందుకున్నారు.

# బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో నూతన బార్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం / నస్పూర్ :** జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో గతంలో మూతబడిన బార్ స్థానంలో నూతన బార్ ఏర్పాటుకు నిర్వహించిన డ్రా పద్ధతిలో ఎంపికైన లబ్ధిదారుడికి అనుమతి జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆబ్కారీ శాఖ పర్యవేక్షకుడు నందగోపాల్, ఎక్సైజ్ సి.ఐ గురువయ్యలతో కలిసి డ్రా పద్ధతిలో లబ్ధిదారుడిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో గతంలో మూతబడిన బార్ స్థానంలో నూతన బార్ ఏర్పాటుకు నిర్వహించిన డ్రాలో గంద్ర దీక్షిత్‌రావు లబ్ధిదారుడిగా ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనపై శ్రీరాంపూర్‌లో సమీక్షా సమావేశం




**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు సంబంధించి మంగళవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు, ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్, ఇందారం, శ్రీరాంపూర్ ఉపరితల గనుల అధికారులు, ఒబి కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీరాంపూర్ గని వార్షిక ఒబి (ఓవర్ బర్డెన్) లక్ష్యం 320 లక్షల క్యూబిక్ మీటర్లు కాగా, ఇందారం గనికి 240 లక్షల క్యూబిక్ మీటర్లుగా నిర్దేశించబడిందని తెలిపారు. ఈ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఒబి తొలగింపు పెరిగితే బొగ్గు ఉత్పత్తి, రవాణా మరింత మెరుగుపడుతుందన్నారు. ఒబి కాంట్రాక్టర్ల ప్రతినిధులు తగిన యంత్ర సామగ్రిని సమకూర్చుకోవడం ద్వారా, భారీ యంత్రాల పనిగంటలు పెంచి లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి పరంగా శ్రీరాంపూర్ గనికి 35 లక్షల టన్నులు, ఇందారం గనికి 15 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యంగా నిర్ధేశించబడ్డాయని వివరించారు. ఈ లక్ష్యాలను సాధించడంలో ప్రతి అధికారి, ఉద్యోగి కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం ఎన్.సత్యనారాయణ, ప్రాజెక్టు అధికారులు టి.శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వరరెడ్డి, సర్వే అధికారులు రామ్మోహన్, దావూద్, సిఆర్ఆర్, జివిఆర్, వరాహ ఓబీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/తాండూర్ :** బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంఎల్‌ఎ గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని తాండూరు తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, 24 కల్యాణలక్ష్మి చెక్కులు, 2 షాదీ ముబారక్ చెక్కులను తాండూరు ఎంపిడిఒ శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి. ఈసా, మాజీ జెడ్పిటిసి సాలిగామ బానయ్య, మాజీ ఎంపిపి సిరంగి శంకర్, శంకర్‌గౌడ్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు పద్మజ,అజాజోద్దీన్, లబ్ధిదారులుపాల్గొన్నారు.

# పాలిసెట్ శిక్షణతో మంచి ఫలితాలు సాధించాలి

### మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** విద్యార్థులు ఉచిత పాలిసెట్ శిక్షణను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. మంగళవారం కాగజ్‌నగర్ డివిజన్ రిసోర్స్ సెంటర్‌లో ఉచిత పాలిసెట్ కోచింగ్ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు తగ్గించడానికి విద్యే ముఖ్య ఆయుధం అని పేర్కొన్నారు. జిల్లాలో పేద విద్యార్థులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఇటువంటి శిబిరాలు వారిని ఉన్నత విద్యవైపు నడిపించే అవకాశంగా నిలుస్తాయని అన్నారు. సాంకేతిక విద్య ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయని, శిక్షణ శిబిరం గత నాలుగేళ్లుగా ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా కొనసాగుతోందని గుర్తుచేశారు. జిల్లా విద్యాశాఖ, పాలన యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు క్రమశిక్షణతో హాజరై శ్రద్ధ చూపిన విధానాన్ని ఆయన అభినందించారు. శిక్షణను పూర్తిగా వినియోగించుకొని ప్రవేశ పరీక్షల్లో విజయాలు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ శిబిరం తమకు ప్రతిభను పదిలం చేసి, వివిధ ప్రవేశ పరీక్షలకు సిద్ధం చేయడంలో ఎంతో ఉపయోగపడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, జిల్లా సైన్స్ అధికారి మధుకర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల బెల్లంపల్లి సీనియర్ అధ్యాపకులు రామదాసు, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు చిలుకూరు సత్యనారాయణ, తాటి రవీందర్, పర్స చంద్రశేఖర్, ఉపాధ్యాయులు దుర్గం మోహన్, సాబీర్, మామిడాల తిరుపతయ్య, మామిడి శ్రీశైలం, ధౌటం శ్యాం సుందర్, కె.త్రివేణి, శాంతి కుమార్, వెంకటరమణ, డి.రవి, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.



## కులగణన నిర్ణయం చరిత్రాత్మకం

### నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేపట్టాలని ఇటీవల నిర్ణయం తీసుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాజ్యసభ సభ్యుడు, బిసి ఉద్యమ సారథి ఆర్.కృష్ణయ్య,(ప్లెక్సీ) చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.ఉప్ప కృష్ణంరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ దాదాపు తొమ్మిది దశాబ్దాల అనంతరం కులగణన చేపట్టడం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. రాబోయే కాలంలో వెనుకబడిన తరగతులకు విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయపరంగా లబ్ధి చేకూరే విధంగా రిజర్వేషన్లు అమలుచేయాలని తెలిపారు. బిసి నాయకులు పొన్నం నారాయణ గౌడ్, రాజేశ్వర్, అశ్విన్ గౌడ్, చిట్టిబాబు, సాయినాథ్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు



**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని బోసి గ్రామంలో బాల్య వివాహం జరగబోతున్న సమాచారం అందుకున్న బాలల పరిరక్షణ శాఖ అధికారులు సకాలంలో స్పందించి విహహాన్ని అడ్డుకున్నారు. బోసి గ్రామానికి చెందిన 14ఏళ్ల మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందడంతో బాలల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ముధోల్ సిఐ మల్లేష్, ఎస్సై, సిడిపిఒ సరోజిని, ఎసిడిపిఒ నాగలక్ష్మి, బాల పరిరక్షణ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు అక్కడికి చేరుకొని వివాహాన్ని నిలిపివేశారు. ఇరు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, బాల్యవివాహం వల్ల ఏర్పడే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం ఇరు కుటుంబాల నుంచి కూతురు మేజర్ అయ్యే వరకు వివాహం జరిపించబోమని హామీ పత్రాలు రాసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన స్థానికులు, బాలిక భవిష్యత్తు దృష్ట్యా చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు.

## నడుము నొప్పి బాధతో యువతి ఆత్మహత్య



**ప్రజాపక్షం/హాజిపూర్ :** తీవ్రమైన నడుము నొప్పి బాధను తట్టుకోలేక హాజిపూర్ గ్రామానికి చెందిన గురిజాల మనూష (25) మంగళవారం అర్ధరాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా నడుము నొప్పితో బాధపడుతున్న ఆమె, చికిత్సలు చేసినా ఉపశమనం లభించక తండ్రి ఇంట్లో ఉంటోంది. తెల్లవారుజామున ఇంటి ముందు పైకప్పు సిటింగ్ ప్యానల్‌కు చీరతో ఉరివేసుకుని వేలాడుతున్న మనూషను కుటుంబసభ్యులు గుర్తించారు. అప్పటికే మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. తీవ్రమైన శారీరక, మానసిక వేదనతోనే ఆమె ఈ చర్యకు పాల్పడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని తండ్రి అంజయ్య స్థానిక ఎస్ఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రాజకీయాల్లో గౌడ కులస్థులు రాణించాలి

### గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి రవి గౌడ్

**ప్రజాపక్షం/దండేపల్లి :** గౌడ కులస్థులు రాజకీయాల్లో రాణించాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు బండి రవి గౌడ్ అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన బందెల రవిగౌడ్‌ను మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి రవి గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థులు రాజకీయాల్లో రాణిస్తూ, సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మండలంలోని పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై అధికారుల జాప్యం

### నోటీసులకే పరిమితమైన ప్రభుత్వ స్థల ఆక్రమణ



**ప్రజాపక్షం/చెన్నూరు :** మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం వహిస్తుండటం స్థానికంగా విమర్శలకు దారితీస్తోంది. కొద్ది రోజుల క్రితం చెన్నూరు పట్టణ శివారులోని సర్వే నెం. 631లో గల ఎకరం ప్రభుత్వ స్థలాన్ని చెన్నూరుకు చెందిన ఓ జూనియర్ అడ్వకేట్ ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టడం చర్చనీయాంశమైంది. విషయం తెలుసుకున్న చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించి, అది ప్రభుత్వ స్థలమని గుర్తించారు. అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని హెచ్చరిస్తూ జూనియర్ అడ్వకేట్ తండ్రికి నోటీసు జారీ చేశారు. నోటీసు జారీ చేసి నెల రోజులు దాటినా, ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణంపై, ఆక్రమణదారులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలు సొంత స్థలంలో చిన్న నిర్మాణం చేపడితేనే అనుమతుల పేరుతో ఇబ్బందులు పెట్టే యంత్రాంగం, ఓ జూనియర్ అడ్వకేట్ ధర్జాగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టినా చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారుల ఉద్దేశం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జాప్యం వీడి, కేవలం నోటీసులకే పరిమితం కాకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తొలగించాలనిస్థానికులుకోరుతున్నారు.

## రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించాలని రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్ అన్నారు. మంగళవారం రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో రైతుల ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమంలో రైతులనుద్దేశించి రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు మాట్లాడారు. రైతుకు నూతన సాంకేతిక అందిపుచ్చుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం సాధించాలన్నారు. ఎరువులు విత్తనాలు రసాయన పదార్థాలపై రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సబ్సిడీ సంబంధించిన వివరాలపై అవగాహన కల్పించారు. రైతులు వరి పంటనే కాకుండా ఇతర పంటలను వేస్తే రైతులకు రాబడి అధికంగా వస్తుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు చెప్పిన విధంగా నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకట్‌రెడ్డి, సౌందర్య, శాస్త్రవేత్త సౌమ్య, వ్యవసాయాధికారిని రైతు నాయకులు బాడ్సీ శేఖర్ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్టు...




**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:** మోటార్ సైకిల్ పై వెళ్తున్న దంపతులను అడ్డగించి,బాదితుని మెడలోని బంగారు చైన్‌ను,బాదిత మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు అపహరించిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న ఘటన మంగళవారం నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.అవినాష్ కుమార్ ఐపిఎస్ బైంసా,ఎఎస్‌పి ,ఐ సి ఎస్.డి.పి.ఒ.ప్రెస్ మీట్ లో ఏర్పా టు చేసి తెలిపిన వివరాల ప్రకారం గత నెల ఏప్రిల్ 30వ తేదీన రాత్రి ఇద్దరు దంపతులు మోటార్ సైకిల్ పై నిర్మల్ నుంచి వెంగ్వాపేటకు వె ళ్తున్న క్రమంలో,కావేరి కుటీర్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వారి మోటార్ సైకిల్‌ను అడ్డగించి,బాదితు ని మెడలోని బంగారు చైన్ ను,పుస్తెలతాడు అపహరించి,వెంట తెచ్చుకు న్న ద్విచక్ర వాహనంపై పరారయ్యా రు.దీంతో బాధితుని ఫిర్యాదుతో కే సు నమోదు చేసుకున్న నిర్మల్ రూ రల్ పోలీసులు చైన్ స్నాచింగ్ దొం గల కోసం విస్తృతంగా గాలించారు .మంగళవారం ఉదయం మంజులాపూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా , అ నుమానస్పదంగా వచ్చుచున్న ఇద్ద రు వ్యక్తులు అక్కడి పోలీసులని చూ సి పారి పోయే ప్రయత్నం చేయగా వారిని పోలీసులు పట్టుకొని విచారించగ వారు 1నాందేడ్ జిల్లా సోనారి తాలుకా,పౌన్నాలకు చెందిన పర్బా జీ బాలజీ రేల్వాడ్ వయసు(29) తల్వేద గ్రామానికి చెందిన అలిశెట్టి శ్రీనివాస్ (39)అని తెలిసింది,పూర్తి విచారణలో ఫిర్యాది మెడలోని బం గారు చైన్ ఇంకా పుస్తెలతాడు చోరీ చేసింది తామేనని నిందితులిద్దరూ అంగీకరించారు.ఇద్దరినీ రిమాండ్ కు తరలిచడం జరుగుతుంది అని తె లిపారు.నిందితులను పట్టుకోవడ ంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ సంతోష్,సత్యనారాయ ణ లను నిర్మల్ ఎస్పిప్రత్యేకంగా అ భినందించారుఈ సమావేశంలో ని ర్మల్ రూరల్ సిఐ మున్నూరు కృష్ణ, నిర్మల్ రూరల్ ఎస్ఐ జి.లింబద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్‌బ్రెయిన్ యోగ గుంజీల మెరుగైన విధానం




**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** సూపర్‌బ్రెయిన్ యోగ అనేది గుంజీల మెరుగైన విధానమని, క్రమపద్ధతిలో సూపర్‌బ్రెయిన్ యోగ చేయటంతో మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని అందె జీవన్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం ద్వారకానగర్‌లోని ఇస్కాన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరంలో రాష్ట్ర అవార్డు గ్రహీత, ఇటీవల గుంజీళ్ల మాస్టర్‌గా ప్రసిద్ధిగాంచిన అందె జీవన్‌రావు 'సూపర్ బ్రెయిన్ యోగ' అంశంపై విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు. గణపతి పూజా విధానంలో ధోర్బీకరణమనేది ముఖ్యమైన ప్రక్రియ అని, కుడి చేయితో, ఎడమ చెవిని, ఎడమ చెయితో కుడి చెవిని పట్టుకుని కూర్చుని లేస్తూ వినాయకుని ముందు గుంజీలు తీయటంతో బుద్ధి, జ్ఞానం పెరుగుతుందని హిందువుల నమ్మకమన్నారు. దేశంలో ధోర్బీకరణమనే పేరుతో గుంజీలు తీయటం పాశ్చాత్య దేవాలలో 'సూపర్ బ్రెయిన్ యోగ' అనే ఆధునిక పేరుతో ప్రాచుర్యంలోకి వచ్చిందని అందె జీవన్‌రావు అన్నారు. సూపర్ బ్రెయిన్ యోగ అనేది గుంజీల మెరుగైన విధానమని, క్రమదప్థతిలో సూపర్ బ్రెయిన్ యోగ చేయటంతో మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని ఆ పరిశోధన వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. క్రమపద్ధతిలో సూపర్‌బ్రెయిన్ యోగా చేయటంతో విద్యార్థులలో జ్ఞానం, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం అభ్యసనం సమస్య పరిష్కారం మెరుగైన శ్రద్ధ, సూపర్‌బ్రెయిన్ యోగపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. తర్వాత కార్యశాలలో భాగంగా విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్‌బ్రెయిన్ యోగా చేయించారు. అందె జీవన్‌రావు పదవీ విరమణ చేసి పది సంవత్సరాల తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే సూపర్ బ్రెయిన్ యోగా అంశంపై పరిశోధన కొనసాగిస్తూ రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనడం అభినందనీయమని అపర్ణ అన్నారు. హరే రామ హరే కృష్ణ అనే నినాదంతో విద్యార్థులు అందె జీవన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# "లోన్ కావాలి అంటే మా కాళ్ళు పట్టాలి?"



**ప్రజాపక్షం/ వాంకిడి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. మంగళవారం రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసేందుకు పలు గ్రామాల నుంచి వచ్చిన నిరుద్యోగులకు సిబ్బంది అవమానకరంగా మాట్లాడారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ దరఖాస్తులు పరిశీలిస్తుండగా కొందరు సిబ్బంది "మీ జాతకం బాగోకపోతే లోన్ రావాలంటే మేం చెప్పినట్టు వినాలి, అవసరమైతే మా కాళ్లు పట్టుకోవాలి" అంటూ తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా "అరేయ్ బాబు, మీకు మైండ్ ఉందా?" అనే పదాలు వాడుతూ వ్యక్తిగతంగా దూషించారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఉపాధి పొందాలనే ఆశతో వచ్చిన నిరుద్యోగులకు ఇలాంటి ప్రవర్తన తీవ్ర నిరాశను కలిగించింది. మానవ విలువలను తాకట్టు పెట్టి, ప్రజలను అవమానించేలా సిబ్బంది వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, కొంతమంది నాయకుల ప్రవర్తనపై డిసిసి అధ్యక్షుడికి ఫిర్యాదు చేసిన విషయం గమనార్హం. ఎంపిడిఓను బదిలీ చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు. కార్యాలయ సిబ్బంది ఇష్టారాజ్యం, అసభ్య ప్రవర్తనపై మండల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రజలతో మర్యాదగా ప్రవర్తించేలా సిబ్బందికి సూచనలు జారీ చేయాలని కోరుతున్నారు.

# అక్రమ చొరబాటుదారులను వెనక్కి పంపాలి..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** దేశంలో రాష్ట్రంలో దాయాది దేశాల నుండి అక్రమంగా వలస వచ్చిన చొరబాటుదారులను వెంటనే గుర్తించి వెనక్కి పంపాలని మంగళవారం నేరడిగొండ బిజెపి మండల శాఖ అధ్వర్యంలో తహసీల్దార్ కి మెమోరండం ఇవ్వడం జరిదింగి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్తో ఉద్రిక్తల నేపథ్యంలో ఉగ్ర చర్యలను తిప్పి కొట్టాలని తద్వారా దేశానికి ఎటువంటి కల్లోలలు జరగకుండా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఆకుల రాజేందర్,గదే శంకర్,గట్టు నారాయణ,బంటు ప్రవీణ్,కోట్నాక్ కోటేష్ ,రంజిత్,శ్రీధర్ రెడ్డి,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## అభినందన కన్వెన్షన్‌లో సమీక్షా సమావేశం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** బోథ్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నేడు ఇచ్చోడ అభినందన కన్వెన్షన్ లో జరిగే విస్తృత స్థాయి సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హంధాని,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణలు హాజరుకానున్నారని బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్,తెలిపారు.ప్రతి కార్యకర్త ఈ సమావేశానికి హాజరై తమ అమూల్యమైన పార్టీ సంస్థాగత నిర్మాణంకై సందేహాలుసలహాలుఇవ్వాలని ఒక ప్రకటనలో కోరారు.

## రైతు నమోదు వివరాలు..



**ప్రజాపక్షం/సోన్ :** మండలం కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రారంభించిన ఎఇఒలు,ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మండలానికి చెందిన కొంతమంది రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేశామని తెలిపారు.భూమి కలిగి ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు.ఇందుకోసం రైతులు ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్ పుస్తకం,ఆధార్ అనుసంధానం చేసిన సెల్ ఫోన్ తీసుకొనిఎఇఒలకు సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఉమామహేశ్వరి,అశోక్ కుమార్,ప్రగతి రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఆలూరు మండల కేంద్రంలోని ఊర చెరువులో సోమవారం ప్రమాదవశాత్తు వ్యక్తి పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.

ఆలూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నివాసముంటున్న ఆంధ్ర మేస్త్రీ తోడేటి నర్సింలు (30) సోమవారం రాత్రి కాలకృత్యాలకు వెళ్ళి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. అనంతరం చెరువులో అతని మృతదేహం కనిపించింది. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్తలానికి చేరుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.

# ఒకే ,చోట ఎన్ని రోజులు..?



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:**ఒకే చోట ఎన్ని రోజులు పనిచేయాలంటూ అసిస్టెంట్ లైన్మెన్ లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.నిర్మల జిల్లా వ్యాప్తంగా 125 మంది జూనియర్ లైన్మెన్ లు అసిస్టెంట్ లైన్మెన్ లుగా పదోన్నతిని పొందారు.కాగా పోస్టింగ్ తీసుకున్నప్పటి నుండి ఒకే ప్రదేశంలో పనిచేస్తున్నామని,ప్రమోషన్లు ఇచ్చినప్పటికి అదే ప్రదేశంలో విధులు కేటాయించడంతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నామని అసిస్టెంట్ లైన్మన్ లు వాపోతున్నారు.సుమారు ఐదు సంవత్సరాల ఎనిమిదినెలల నుండి ఒకే ప్రదేశంలో పనిచేస్తున్నప్పటికీ తెలంగాణ విద్యుత్ శాఖ అధికారులు బదిలీ ప్రక్రియను ప్రారంభించడం లేదని వాపోతున్నారు.

**అటకెక్కిన ఎఎల్ఎం బదిలీలు...**

జూనియర్ లైన్మెన్ నుండి అసిస్టెంట్ లైన్మెన్ ప్రమోషన్ పొందినప్పటికీ పోస్టింగ్ ఇచ్చిన ప్రదేశంలోనే గత ఐదు సంవత్సరాల నుండి ప్రస్తుత ఎఎల్ఎంలు విధులు నిర్వహిస్తున్నారు.ఒక్కో శాఖకు ఒక్కో విధమైన గైడ్లైన్స్ ఉన్నప్పటికీ మూడు నుండి నాలుగు సంవత్సరాలు ఒక ప్రదేశంలో పనిచేసిన ఉద్యోగికి ఆ ప్రదేశం నుండి వేరే ప్రదేశానికి బదిలీ చేయాల్సి ఉంటుంది.కానీ విద్యుత్ శాఖలో బదిలీ ప్రక్రియ అటకెక్కడంతో జూనియర్ లైన్మెన్ ( అసిస్టెంట్ లైన్మెన్) లు తీవ్ర మనోవేద కు గురవుతున్నా రు.

**బదిలీల కోసం అసిస్టెంట్ లైన్మెన్ లో ఎదురుచూపు..**

గత ఐదు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న జూనియర్ లైన్మెన్ (అసిస్టెంట్ లైన్మెన్)లు బదిలీల కొరకు కళ్ళు కాయలుకాసేలా ఎదురుచూస్తున్నారు .కుటుంబాలకు దూరంగా ఉంటూ తీవ్ర మనో వ్యధకు గురవుతున్నారు.అసిస్టెంట్ లైన్మెన్ లు కొందరికి ఎక్కువ గ్రామాలు,కొందరికి ఒకే గ్రామానికి పోస్టింగ్ ఇవ్వడంతో పనిభారం పెరుగుతుందని అంటున్నారు.జిల్లాకు సుదూర ప్రాంతాలలో ఉన్న ఉద్యోగులు జిల్లా కేంద్రానికి దగ్గరగా వస్తే కుటుంబ సభ్యులతో కలిసి ఉండొచ్చు అని ఆశగా ఎదురుచూస్తున్నారు.కానీ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం బదిలీ ప్రక్రియపై దృష్టి సారించడం లేదు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి (జూనియర్ లైన్మెన్) అసిస్టెంట్ లైన్మెన్ ఇలా బదిలీ పారదర్శకంగా చేపట్టి,ఉద్యోగుల మనోవేదనను నివారించాలని పలువురు కోరుతున్నారు.

## అందుబాటులో టిజిఆర్జెసి హాల్ టికెట్లు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించుటిజిఆర్జెసిసెట్ 2025 పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఆన్లైన్ అందుబాటులో ఉన్నాయని, ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసిన విద్యార్థులుటిజిఆర్జెసి వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని టిజిఆర్జెసి సెట్2025 కో ఆర్డినేటర్ గంగా శంకర్ తెలిపారు. పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని, పరీక్ష 10వ తేదిన నిర్వహించబడునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షకు ముందు రోజే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష రోజు ఎలాంటి గందరగోళ పరిస్థితులు నెలకొనకుండా చేరుకునుటకు తగు ప్రణాళిక బద్ధమైన ఏ ర్పాటులు చేసుకోవాలన్నారు. పరీక్షకుసంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయబడ్డాయని తెలిపారు.

## కల్తీ కల్లుపై అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**కల్తీకల్లు సమాజంలో కల్తీ కల్లు ప్రభావంపై నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో నోడల్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం చేపట్టబడుతుందని, దీనికి జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు హాజరు కానున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఎడపల్లి గ్రామంలోఉదయం 8గంటలకు, మంగళ్పాహాడ్ గ్రామంలో 10గంటలకు, కుర్నాపల్లిలో సాయంత్రం 3:30 గంటలకు, అలాగే జాన్కంపేట్ గ్రామంలో 5గంటలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎస్ఐ కోరారు.

## అక్రమ వలసదారులను వెంటనే వారి దేశాలకు పంపించాలి



**ప్రజాపక్షం/బోధన్:**అక్రమ వలసదారులను వెంటనే వారి దేశాలకు పంపించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతి పత్రం అందచేశారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు పసులేటి గోపి కిషన్, నాయకులు సుధాకర్ చారి, పట్టణ మాజీ అధ్యక్షుడు బాలరాజు లు మాట్లాడుతూ.. దేశంలో ఇటీవల జరిగిన పెహల్గాం ఉగ్రదాడి తరువాత దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఏ ఒక్క పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్ వాసులు తెలంగాణ రాష్ట్రంలో ఉండకూడదని నిర్ణయించడం జరిగిందన్నారు. బోధన్ లో కూడా గతంలో జరిగిన పరిణామాలు దృష్టిలో ఉంచుకొని పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్యాలు ఉండే ఆస్కారం ఉన్నందున అధికారులు కార్డెన్ సెర్చ్ నిర్బంధ తనిఖీలు నిర్వహించి అలాంటి వారిని గుర్తించాలని అన్నారు. వలసదారులు ఉంటే వారిని వెంటనే వారి దేశానికి పంపించాలని కోరారు. గతంలో బోధన్లో ఒకే ఇంటి అడ్రస్ పైన 40పాస్ పోర్ట్లు జారీ అయిన విషయం గమనార్హం అని ఎన్ఐఏ సోదాలు నిర్వహించిన విషయాలను గుర్తు చేస్తూ మదర్సాలలో తనిఖీలు చేసి అలాంటి వారిని వెంటనే దేశం నుంచి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాసినీ వినోద్, గాదె సందీప్, ఎనుగంటి గౌతం, వాసు, అనిల్, వేణు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా సూచనలు పాటించాలి

### డిఇముక్తార్ అహ్మద్

**ప్రజాపక్షం/ఎడపల్లి:**విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా సూచనలు పాటించాలని, విద్యుత్ శాఖలో పని చేసే సిబ్బంది తమ విధి నిర్వహణలో ప్రమాదాలు జరగకుండా ముందే జాగ్రత్త పడాలని ఎన్పిడిసిఎల్ డీఈ ముక్తార్ అహ్మద్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏడీఈ ప్రభాకర్ అధ్యక్షతన విద్యుత్ సిబ్బంది, వినియోగదారులతో కలిసి విద్యుత్ భద్రత వారోత్సవాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ.. విద్యుత్ పోల్స్ ఎక్కి పనులు చేసే సిబ్బంది ప్రమాదాలు ఎందుకు జరుగుతాయో ముందు తెలుసుకోవాలన్నారు. ఏ ఫీడర్ మీద పని చేస్తున్నారో అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. వర్షాకాలంలో ఈదురు గాలులు, ప్రకృతి వైపరీత్యాల వల్ల తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగి పడిన స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పంట పొలాల్లో కరెంట్ వైర్లు తెగిపడినప్పుడు సంబంధిత విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుక రావాలన్నారు. విద్యుత్ సిబ్బంది, ప్రజలతో సమన్వయంతో కలిసి పని చేయాలని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అధికారుల దృష్టికి తీసుకోస్తే కొంత మేరకైనా నష్ట నివారణకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం భద్రత వారోత్సవాల గోడ ప్రతులను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఏఈలు, సబ్ ఇంజనీర్లు, లైన్మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్ లు, జూనియర్ లైన్మెన్ లు, వినియోగదారులు తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి జైలుశిక్ష

### 21 మందికి జరిమానా



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**మద్యం తాగి వాహనాలు నడిపే వాహనదారులను జైలుకి పంపడం జరుగుతుందని, వాహనదారులు ఇది గమనించాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం మద్యంసేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి జైలుశిక్ష, 21 మందికి జరిమానాలు విధించినట్లు పేర్కొన్నారు. 6వ తేదీ మంగళవారం నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీసు స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని జిల్లా కోర్టులో ఉదయం హాజరు పరచగా వారికి స్పెషల్ జ్యూడిషియల్ రెండవ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం శిక్షలు విధించారు. 3వ టౌన్ పిఎస్ పరిధిలోని అమందు రమేష్కు ఒకరోజు జైలుశిక్ష, 5వ టౌన్ పిఎస్ పరిధిలోని ధర్మారం తండాకు చెందిన పడమటి రాజుకు రెండురోజుల జైలుశిక్ష, 5వ టౌన్ పిఎస్ పరిధిలోని దర్మారం తండాకు చెందిన కేతావత్ అజయ్ సింగ్కు రెండురోజుల జైలుశిక్ష, నిజామాబాద్ రూరల్ పిఎస్ పరిధిలోని కంఠేశ్వర్కు చెందిన మంజులోల్ల రాముకు రెండురోజుల జైలుశిక్ష, జక్రాన్పల్లి పిఎస్ పరిధిలోని పడ్కల్కు చెందిన అప్పల వినోద్కు రెండురోజుల జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## 10న పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ అమలు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:**ఈ నెల 10న తెలంగాణ రాష్ట్ర రెసిడెన్సియల్ జూనియర్ కాలేజీ సెట్ 2025 కామన్ ఎంట్రెన్స్ పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద అండర్ సెక్షన్ 163 బిఎన్ఎస్ అమలు చేయబడుతుందని పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సెట్ 2025 పరీక్ష నిర్వహణపై ప్రకటనలో తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర రెసిడెన్సియల్ జూనియర్ కాలేజీ సెట్ 2025 జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలలో 202526 సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్లో ప్రవేశం కోసం 10.05.2025న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అండర్ సెక్షన్ బి ఎన్ఎస్ 163 అమలులో ఉంటుంది కాబట్టి పరీక్షా కేంద్రాల వద్ద విధిగా నిషేధిత ఆదేశాలు అమలు చేయబడతాయని తెలిపారు. కావున అండర్ సెక్షన్ 163 బిఎన్ఎస్ ప్రకారం ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమి కూడవద్దన్నారు. నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద తిరుగవద్దని, అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని అన్ని జిరాక్సు సెంటర్లను 10.05.2025 ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు మూసివేయాలన్నారు. నిషేదిత ఉత్తర్వులు శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అమలులో ఉంటాయని, కావున జిల్లా ప్రజలు ఉత్తర్వులు అతిక్రమించినట్లయితే శిక్షార్హులు అవుతారని ప్రకటన ద్వారా తెలిపారు.

## ఎంఎల్హెచ్పిలకు బ్రిడ్జి కోర్సు ప్రారంభం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో నూతనంగా నియామకం జరిగిన ఎంఎల్హెచ్పిలకు మూడు నెలల బ్రిడ్జి కోర్సును జిల్లా వైద్యారోగ్యాధికారిని డాక్టర్ బి.రాజశ్రీ మంగళవారం ప్రారంభించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో పని చేస్తున్న ఎంఎల్హెచ్పిలకు వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మాతా శిశు సంరక్షణ, జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమం, జీవన శైలి వ్యాధులు, ప్రజారోగ్య పరిరక్షణ, ఆరోగ్య కార్యక్రమాల ఆన్లైన్ ఎంట్రీ, పిసిపిఎన్డిటి జాతీయ ఆరోగ్య మిషన్ అంశాలపై మూడు నెలలు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని ఈ శిక్షణలో ఉమ్మడి జిల్లాకు చెందిన నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో పని చేస్తున్న ఎంఎల్హెచ్పిలను ఎంపిక చేయటం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్యారోగ్యాధికారి కార్యాలయంలో నిర్వహించబడునని ఎంపిక చేయబడిన అందరూ ఎంఎల్హెచ్పిలు క్రమం తప్పకుండా హాజరై వివిధ ఆరోగ్య అంశాల్లో నైపుణ్యత సాధించి ప్రజారోగ్య పరిరక్షణకు సిద్ధం కావలని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ రాజు, డిహెచ్ఇ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎసిపి నారాయణ బదిలీ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ ట్రాఫిక్ఎసిపి నారాయణ బదిలీ అయ్యారు. డిజిపి కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లా ట్రాఫిక్ విభాగం నూతన ఏసీపీగా సీటీసీలో ఉన్న మస్తాన్ అలీకి బాధ్యతలు అప్పగించారు. ఏసీపీ నారాయణ బదిలీ అంశం కమిషనరేట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎసిపి నారాయణపై పలు అవినీతి ఆరోపణలు రావటంతో పాటు ట్రాఫిక్ విభాగంలో పని చేసే ఓ మహిళా కానిస్టేబుల్ సైతంఎసిపి తీరుపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. విచారణ జరిపిన అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో ఎసిపి నారాయణనుడిజిపి కార్యాలయానికి అటాచ్ చేశారు.

# పేకాటతో బతుకులు బుగ్గిపాలు....!



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణం, మండలంలో పేకాట క్లబ్బుల జాతర జోరుగా సాగుతుంది. జగిత్యాల పట్టణంలో మొదలుకొని మండలంలో ప్రతి గ్రామానికి నలుదిక్కులా పేకాట విస్తరించి పోయిందని, అక్రమ సంపాదనే లక్ష్యంగా పెట్టుకుని కొందరు వ్యక్తులు పేకాట క్లబ్బుల కల్చర్ ను కొనసాగిస్తున్నారని, జగిత్యాలలో రాజకీయ పెద్దల అండదండలతోనే జగిత్యాల పట్టణం, మండలంలో జూద సంస్కృతికి నందిపలుకుతున్నారని పలువురు తెలిపారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదని, గత కొన్ని సంవత్సరాలగా పేకాట తీవ్ర మైపోయిందని పోలీసు శాఖ అధికారులే చెబుతున్నారు. దాడుల్లో నిత్యం వేలల్లో రూపాయలు దొరుకుతుండడం అధికారులను విస్మయానికి గురి చేస్తుందని తెలిసింది.

**పేకాటతో బతుకులు బుగ్గిపాలు....!**

పేకాటకు బానిసలుగా మరి కొందరు వ్యక్తులు వారి బంగారు బతుకులను బుగ్గిపాలు చేసుకుంటున్నారు. పేకాటను కొందరు వ్యక్తులు కలిసి ఆడిస్తూ పేకాట క్లబ్బులను విలాసవంతంగా తయారు చేస్తున్నారు. పేకాటతో పాటుగా మద్యం, విందులు, చిందులు సమయంతో సంబంధం లేకుండా అర్ధరాత్రి మూడు, నాలుగు గంటల వరకు పేకాట ఆడిస్తూన్నారని సమాచారం. పేకాటను జగిత్యాల మండలంలోని రాజకీయ నాయకుల అండాతో కొందరు వ్యక్తులు పేకాటను పెట్టి పోషిస్తున్నారు అని జగిత్యాల మండలంలో గుసగుసలు దండిగా వినిపిస్తున్నాయి.అక్రమ ధనార్జనే ధ్యేయంగా పేకాట క్లబ్బుల కల్చర్ ను జగిత్యాల పట్టణం నుంచి మండలంలోని గ్రామాలలోకి సైతం తెచ్చి పేద, మధ్య తరగతి కుటుంబాల బతుకులు బుగ్గిపాలు చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. పేకాట వ్యసనానికి ఎన్నో పేద, మధ్య తరగతి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతూన్నాయని వారి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు పేకాటకు బానిసలుగా మరి వ్యవసాయ భూములు, ఇండ్లు, ఇంట్ల బంగారం, ఆడవారి పుస్తెలు కూడా తాకట్టు పెడుతూ అమ్మేస్తున్నారని, కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని, మరికొందరు వారి పిల్లలకు స్కూలు ఫీజులు కట్టలేక ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూలుకు పంపిస్తున్నారని తెలిసింది. జగిత్యాల మండలంలో మామిడితోటలు, గుట్ట బోరులు, ఫామ్ హౌస్‌లుగా ఏర్పాటు చేసుకొని, రియల్ ఎస్టేట్ వెంచర్లలో కూడా పేకాట విష సంస్కృతి పెరిగిపోయిందని పలువురు చెప్తున్నారు.

**అంతార్గంమామిడితోటలోపేకాట పాలిస్తున్నదెవ్వరూ..?**

జగిత్యాల రూరల్ మండలంలోని అంతార్గం గ్రామంలోని మామిడి తోటలో పేకాటను పాలిస్తున్నదెవ్వరూ..? పది వేల రూపాయలు చూపిస్తేనే పేకాట ఆడదానికి అనుమతి ఇస్తారంటా..! లేకుంటే పేకాట పండగకి అనుమతి ఉండదంటా...! ఇంత దర్జాగా పేకాటను అంతార్గం మామిడి తోటలో నడిపిస్తున్నదెవ్వరూ.. ఆ వ్యక్తికి రాజకీయ నాయకుల అండాతో పాటు జగిత్యాల జిల్లా స్థాయి పోలీసు అధికారుల అండాదండలు ఆ పేకాట రాయుడికి., మెండుగా ఉన్నాయని అంతార్గం గ్రామస్తులు చెప్తుండడం ఆచార్యానికి గురి చేస్తుంది. పోలీసుల సహకారం ఉంటుందనే ధీమాతో పేకాటను ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిర్విరామంగా పేకాట ఆడిస్తున్నారని పలువురు ధైర్యం చేసి పోలీసులకు సమాచారం అందిస్తే ఆ పోలీసులు అధికారులే ఆ పేకాట రాయుడికి సమాచారం అందిస్తున్నట్లు తెలిసింది. జగిత్యాల పట్టణం, మండలంలో పోలీసులు పేకాట ఆడే అసలు దొంగలను విడిచి, పసలేని వాళ్లను పట్టుకుంటున్నారని విమర్శలు లేకపోలేవు. పోలీసు అధికారులు సామాన్యులకు ఒకలా, ప్రముఖులకు మరోలా వారి వైఖరి ఉంటుందని జగిత్యాల జిల్లా పోలీసు అధికారులపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇకనైనా జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు మేల్కొని జగిత్యాల పట్టణం, మండలంలో, అంతార్గం గ్రామంలోని మామిడి తోటలో పేకాటను నడిపిస్తున్నవారిపై చర్యలు తీసుకోని పేకాటను జగిత్యాలలోకనిపించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రెల మృతి

**ప్రజాపక్షం/మల్లాపూర్:**సోమవారం రాత్రి వేళ వీచిన భారీ ఈదురుగాలులకు విద్యుత్ స్థంభాలు పడిపోవడంతో అటుగా వెళ్లిన గొర్రెలకు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన చిట్టాపూర్ గ్రామంలో జరిగింది. బాదిత వ్యక్తి తెలిపిన ప్రకారం రోజువారీ లాగే గొర్రెలను మేపడానికి వెళ్లగా చెరువు దగ్గర పొలంలో విద్యుత్ స్థంభాలు పడిపోగా విద్యుత్ సరఫరాకావడంతో విద్యుత్ తీగలు తగిలి సంపతి ఆశాలు అనే వ్యక్తకి చెందిన రెండు గొర్రెలు మృతి చెందాయని తెలిపారు. విద్యుత్ వైర్లు తగలడంతోనే గొర్రెలు మృతి చెందాయని నష్టపరిహారం చెల్లించాలని బాధిత వ్యక్తి వాపోతున్నాడు.

## విద్యుదాఘాతంతో 4 పాడి గేదెలు మృతి

సంఘటన స్థలాన్ని సందర్శించిన అధికారులు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్యాపల్లెకు చెందిన పాడి గేదెలు విద్యుత్ ఘాతంతో మృతి చెందాయి.మంగళ వారం ఉదయం గేదెలు మేతకోసం చిన్నాపూర్ గ్రామ శివారులోకి వెళ్లగా విద్యుత్ తీగలు తెగి కింద పడిపోవడంతో తీగలపై వెళ్తున్న చందయ్యాపల్లెకు చెందిన బియ్యాల చంద్రయ్య, గాదే లచ్చయ్య, చల్ల లచ్చయ్య, చల్ల భూమక్కలకు సంబందించిన 4గేదెలు మృత్యువాత పడ్డాని స్థానికులు తెలిపారు. పాడి గేదెలు మృతి చెందడం పట్ల రైతులు రోదిస్తున్నారు.విద్యుత్ శాఖ పక్షాన నష్ట పరిహారం ఇప్పించాలని భాదిత రైతులు కోరుతున్నారు.సంఘంటనా స్థలాన్ని వెటర్నరీ అధికారులు తిరుపతి గౌడ్, ప్రశాంత్, విధ్యుత్ జూ నియర్ లైన్ మెన్ గిరి, చిన్నాపూర్ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ లు సందర్శించారు.

## ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఆక్షేపనీయం!!

డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి



ఎన్నం రాం రెడ్డి
అదఃకులు



ఆవుల నరేందర్
పదాన కారఃదరి.

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని డీటీఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. నరేందర్ లు పేర్కొన్నారు. మంగళవారం రాంరెడ్డి, నరేందర్ లు జగిత్యాల లో మాట్లాడుతూ ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదున్నారు. ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమేనని చెబుతూ ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్ జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండిరగ్‌లో ఉంచడం, 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందించి రిటైర్డ్ అయినప్పటికీ పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయమన్నారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నాయని, ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె.ఎ.సి.తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చెయి చూపెడుతూ వంచించడం తగదన్నారు. ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవేనని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయిందన్నారు.రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలన్నారు. పాలకులు అడ్వర్‌టైస్‌మెంట్లు, హెలికాప్టర్ల ప్రయాణాల మీద పెడుతున్న అడ్డగోలు ఖర్చులను తగ్గించి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచకుండా సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరికదన్నారు.ఉద్యోగులను బెధిరించి ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు.ఉద్యోగులు న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని, ప్రజల సంక్షేమానికి, హక్కులకై డిటిఎఫ్ పక్షాన నిలబడతామని రాంరెడ్డి, నరేందర్ లు స్పష్టం చేశారు.

## 8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఈ నెల 8వ తేదీ నుంచి అండర్ 19 జూనియర్స్, ఓపెన్ టు ఆల్ భాగాల్లో జిల్లా టికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాకులు తెలిపారు. ఈ మేరకు టోర్నమెంట్ కు సంబంధించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ఆవిష్కరించారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన క్రీడాకారులు మే 7వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మే 8 నుంచి మొదలయ్యే పోటీల్లో జూనియర్ విభాగం జట్లకు మ్యాచ్ లు జరుగుతాయని, జూనియర్స్ విజేతకు రూ. 10 వేల నగదు బహుమతి, రన్నరప్ కు రూ. 5వేలు అందజేస్తారని తెలిపారు. సీనియర్స్ విభాగంలో విజేతకు రూ. 12 వేలు, రన్నరప్ కు రూ. 6 వేలు అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు, రిజిస్ట్రేషన్ల కోసం 9866507870, 9177964751, 7396831317, 837645702 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## డబుల్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలని డబుల్ బెడ్ రూమ్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ స్పందనకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్య అలాగే ఉందని, రోడ్లు త్వరగా పూర్తి చేయాలని, స్ట్రీట్ లైట్ లేక రాత్రి బయటకు వెళ్లడానికి కాలని వాసులు భయపడుతున్నారని, వైకుంఠధామం కోసం స్థలం చూపెట్టాలని స్కూల్స్, బస్తీ దవాఖాన త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

## నిరుపేద యువతికి కంటి ఆపరేషన్ చేయించిన కాంగ్రెస్ నేత

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు గ్రామానికి చెందిన గజ్జెల గంగజల (18) నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి చిన్నపటి నుండి షుగర్ వ్యాధి ఉండడంతో కంటి చూపు కోల్పోయింది.ఈ విషయాన్ని మద్దునూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శుభాష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన కంటి డాక్టర్ సంజయ్ కుమార్ తో మాట్లాడి ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయించారు. సమస్య చెప్పగానే ఒక్క క్షణం కూడా ఆలోచన చేయకుండా వెంటనే స్పందించి ఆమెకు ఉచిత ఆఫరేషన్ చేసినందుకు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మద్దునూరు గ్రామస్థులు బుగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.